క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పెద్దారవీడు: మండలంలో బోయిదగుంపుల సచివాలయం పరిధి కర్రోలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పార్టీ పలు విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

పోలేరమ్మకు పొంగళ్లు



పాతపాడులో పొంగళ్లు పెడుతున్న మహిళలు

కొనకనమిట్ల: మహాలయ పక్షాన్ని పురస్కరించుకుని మండలంలోని పాతపాడు గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పోలేరమ్మతల్లికి పొంగళ్లు పెట్టారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించారు. సకాలంలో వర్షాలు కురిసి గ్రామం పాడి పంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే జైలుకే



సీఐ భీమానాయక్

మార్కాపురం/పొదిలి: మార్కాపురం పట్టణ, రూరల్ పరిధిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే జైలుకు పంపుతామని మార్కాపురం సీఐ భీమానాయక్, పొదిలి ఎస్సై వెంకటసైదులు హెచ్చరించారు. మంగళవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. యువత క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే సస్పెక్ట్ షీట్ తెరుస్తామన్నారు. దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు దూరమవుతారని హెచ్చరించారు. అనుమానిత ప్రాంతాల్లో నిఘా ఉంచామని చెప్పారు.

క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులతో విద్యార్థులు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 40 మంది క్రీడాకారులకు దాతల సహకారంతో క్రీడా దుస్తులు అందజేసినట్లు పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, పీడీ ఎం.బాలగురవయ్య తెలిపారు. చినమనగుండం గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థులు పల్లపాటి కాంతారావు, ఈర్ల బాలరాజు 40 జతల క్రీడా దుస్తులు అందజేయడం అభినందనీయమన్నారు. పాఠశాలకు అవసరమైన సదుపాయలు కల్పించేందుకు సహకరిస్తామని దాతలు పేర్కొన్నారు.

రాయవరం ఉపాధ్యాయుడికి పురస్కారం



అవార్డు అందుకుంటున్న రాజేష్

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని రాయవరం ఎంపీపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వినుకొండ రాజేష్ స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ గురుపురస్కారం అవార్డును ఒంగోలులోని క్విజ్ కళాశాలలో ప్రదానం చేశారు. పాఠశాలలో వినూత్నంగా పాఠాలు బోధిస్తూ, ఆన్‌లైన్ పాఠాల ద్వారా విద్యార్థులకు పాఠశాలలపై భయాన్ని పోగొట్టి, ఇష్టాన్ని కల్పించేలా కృషి చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేష్‌ను ఎంఈఓ-1 రాందాస్ నాయక్, ఎంఈఓ-2 టి.శ్రీనివాసులు, పలు యూనియన్ల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ సహకారం వినియోగించుకోవాలి



క్రీడా, వంట సామగ్రి అందజేస్తున్న ఎంపీపీ పద్మజ

పెద్దదోర్నాల: ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఎంపీపీ గుమ్మా పద్మజ కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని అన్ని పాఠశాలలకు ప్రభుత్వం అందించిన వంట పాత్రలు, క్రీడా సామగ్రిని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎంఈఓ మస్తాన్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, నాయకులు గుమ్మా యల్లేష్, ఉపాధ్యాయులు వెంకటయ్య, వర్ధన్ పాల్గొన్నారు.



మందులు అందిస్తున్న డ్వామా పీడీ శీనారెడ్డి



వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు



త్రిపురాంతకంలో..



పెద్దదోర్నాల: పెద్దబొమ్మలాపురంలో..



కంభం: యర్రబాలెంలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

సామాన్యులకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం



కొనకనమిట్ల : సిద్ధవరంలో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఉడుముల



గానుగపెంటలో..



మార్కాపురం : గొట్టిపడియలో వృద్ధులకు కళ్లజోళ్లు అందిస్తున్న ఎండీపీఓ, వైద్యులు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

పెద్దారవీడు: ప్రతి పేదవాడికి అవసరమైన వైద్యాన్ని కార్పొరేట్ తరహాలో ఉచితంగా అందించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని జిల్లా డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి శీనారెడ్డి అన్నారు. మండలంలోని బద్వీడుచెర్లోపల్లిలో ఎంపీడీఓ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. పీడీ శీనారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు ఆకుమళ్ల శ్రీనివాసరెడ్డి, కంచర్ల చెన్నమ్మ, డీటీ రాజేష్, ఏపీఓ సాంబశివరావు, పీఎస్ బాలకోటయ్య, వీఆర్వో వెంగళరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బొచ్చు వెంకటేశ్వరరెడ్డి, మాడుగుల వెంకటేశ్వరరెడ్డి, కంచర్ల కేశయ్య, లక్ష్మీరెడ్డి, నాగార్జునరెడ్డి, ముడమంచు కొండయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని తంబళ్లపల్లెలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మాధవీలత, డీపీఎం వాణిశ్రీ, డాక్టర్లు సుధాకర్, దివ్య, మానస, ఖాదరయ్య, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచి రామాంజనేయులు, ఈఓఆర్డీ చెన్నారావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు రిబకమ్మ, ఎంపీడీఓ సాంబశివరావు, వైద్యాధికారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు నాయక్, బ్రహ్మతేజ, స్పెషలిస్ట్ లక్ష్మణనాయక్, ఎంఈఓ టి.రాజశేఖరరెడ్డి, ఈఓఆర్డీ మురళీమోహన్, వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ యల్లారెడ్డి, ఆలయాల ట్రస్ట్‌బోర్డు మాజీ సభ్యుడు మల్లికార్జున్ ఉన్నారు.

కంభం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని యర్రబాలెంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ ముఖ్య అతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్‌లు ఎం. శ్రీనివాస్, నరాళ నాగార్జునరెడ్డి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, డిస్ట్రిక్ నోడల్ ఆఫీసర్ వాణి, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ లక్ష్మీ పూజిత, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ లక్ష్మీ పూజిత, డాక్టర్ అక్తర్ రసూల్, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.



ముండ్లమూరు: కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పెద్దదోర్నాల: పేదల ఆరోగ్య ప్రదాయనే జగనన్న ఆరోగ్య సురక్ష అని మాజీ ఎంపీపీ అమిరెడ్డి రామిరెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి, ఎంపీటీసీలు కిక్కురు విజయలక్ష్మి, పొందుగుల నాగలక్ష్మి, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: సామాన్యులకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సిద్ధవరంలో వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యులు బాలయ్య, నరేంద్ర కుమార్, పృథ్వీరాజ్, సురేఖ, గైనకాలిజిస్టులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ షాజిదా, ఎంపీపీ ఎం.మురళీకృష్ణయాదవ్, సర్పంచ్ ఆర్.మరియమ్మ, ఎంపీటీసీ మీరావళి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం.శంకర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పొదిలి: నగర పంచాయతీలోని సచివాలయం-3 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పట్టణ జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, సచివాలయ కన్వీనర్ గూడూరి వినోద్ ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు, ఏఎన్ఎం విజయ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని గొట్టిపడియ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ వేల్పుల వెంకటలక్ష్మి, ఎంపీటీసీ కొర్రపోలు సంధ్యారాణి, ఎంపీడీఓ తోట చందన ప్రారంభించారు. వైద్యులు నాయక్, ప్రసన్న రాణి తదితరులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు.

తర్లుపాడు: మండలంలోని గానుగపెంటలో వైద్య శిబిరాన్ని సర్పంచ్ బాలమ్మ, వైస్ ఎంపీపీ పుణ్యవతమ్మ, తహసీల్దార్ అబ్దుల్ హమీద్ ప్రారంభించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. పేదలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం పలువురికి కళ్లజోళ్లు అందజేశారు. డాక్టర్ సుమిత ఆధ్వర్యంలోని డాక్టర్ రాంబాబు, డాక్టర్ దినేష్ తదితరులు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు రామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు మురారి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, చెన్నకేశవులు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలోని జీసీ అగ్రహారంలో జగనన్న సురక్ష మెడికల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. వైద్య నిపుణులు వికాష్, కె.రాహుల్, హరీష్, ప్రదీప్‌కుమార్, పార్వతిల ఆధ్వర్యంలో 521 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ డీవీబీ వరప్రసాద్, ఎంపీడీఓ పార్వతి, సర్పంచ్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: మండలంలోని పోతకమూరులో వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్ వెంకయ్య, పాపిరెడ్డిపాలెం సర్పంచ్ వెంకటరెడ్డి జగనన్న సురక్ష వైద్య శిబిరం ప్రారంభించారు. డాక్టర్ శ్రీనివాస్, సురేఖ, స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని రుద్రసముద్రం ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ వైద్య శిబిరం పరిశీలించారు. కార్యదర్శి యం.శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముండ్లమూరు: వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నయీం అహ్మద్ తెలిపారు. మండలంలోని నూజిళ్లపల్లిలో మందులు అందజేశారు. ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బ్రహ్మం, వైద్యాధికారులు పాల్గొన్నారు.



దర్శి: వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సోము దుర్గారెడ్డి



దొనకొండ: మందులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

తాళ్లూరు (ముండ్లమూరు): ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు వెలుగువారిపాలెంలో ప్రారంభించారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీడీఓ కె.వై. కీర్తి, వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బ్రహ్మారెడ్డి, కరిముల్లా, యాడిక యలమందారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎంఈఓ సుబ్బయ్య, వైద్యాధికారులు పాల్గొన్నారు.



వెలుగువారిపాలెంలో పిండి వంటలు పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మానసిక వికలాంగులు ధైర్యంగా ఉండాలి



చిన్నారులకు పండ్లు అందజేస్తున్న జడ్జి దేవేందర్‌రెడ్డి

గిద్దలూరు రూరల్: మానసిక వికలాంగులు ధైర్యంగా ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాచర్ల రోడ్డు ఆది ఆంధ్ర మానసిక వికలాంగుల పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. మానసిక వికలాంగులకు ఆస్తిలో సమాన హక్కు ఉంటుందన్నారు. మానసిక వికలాంగులను జాగ్రత్తగా చూసుకోవాలని అక్కడి సిబ్బందికి సూచించారు. మానసిక వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వారికి మనోధైర్యం కలిగించేలా ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరారు. ఈ సందర్భంగా వారికి పండ్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ డి.సీతారామయ్య, వీఆర్ఓ వైపీ రంగయ్య, న్యాయవాదులు నాగేంద్రబాబు, పిచ్చయ్య, రవిప్రకాష్, పారా వలంటీర్ మధు, మానసిక పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడలు ప్రారంభం



క్రీడలు ప్రారంభిస్తున్న హెచ్ఎం నాగభూషణ్‌రెడ్డి

గిద్దలూరు రూరల్: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలు పట్టణంలోని ఆదర్శ బీఈడీ కళాశాల ఆవరణలో మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్-14 బాలుర క్రికెట్ ఎంపికలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. మానవతా ఫౌండేషన్ అధ్యక్షుడు గుల్లా రామకృష్ణారెడ్డి, యువతేజ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.తిరుపతిరెడ్డి, కోచ్ గుర్రం శోభన్‌బాబు, ఎస్‌జీఎఫ్ కో ఆర్డినేటర్ స్వర్ణ శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ జగజీవన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోటీలు పర్యవేక్షించారు. జిల్లాకు దూరంగా ఉన్న ప్రాంతంలో జిల్లా ఎంపిక క్రీడలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శంగా ఉండాలి



పౌష్టికాహార కిట్లు అందిస్తున్న ఉడుముల, ఎంపీపీ

కొనకనమిట్ల: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఆదర్శంగా ఉండాలని, పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో అందజేసి కేంద్రాలకు మంచి పేరు తీసుకరావాలని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం సిద్ధవరం గ్రామంలో పోషణ వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యాధికారి బాలయ్య వివరించారు. అనంతరం లబ్ధిదారులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీ మీరావళి, మండల సచివాలయ కన్వీనర్ ఎస్.పెదవెంకటరెడ్డి, సూపర్‌వైజర్ సరిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు అవలంబించాలి



మాట్లాడుతున్న ఎస్‌వీవీఎస్ దుర్గాప్రసాద్

దర్శి: మినుము పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ సూచించారు. స్థానిక కేవీకేలో మినుము పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహనా కార్యక్రమం మంగళవారం జరిగింది. శాస్త్రవేత్తలు ఎం. ఉషా, లీలాకృష్ణ, ఎం. శివ, టి. మానస పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు



పంటలు పరిశీలిస్తున్న ఏఓ

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రకృతి వ్యవసాయ రైతులకు లాభసాటిగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. తూర్పుగంగవరంలో మంగళవారం పంటలు పరిశీలించారు. ఈ కూరగాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి సాగు ఇన్‌చార్జ్ నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

స్వీపర్ మరియమ్మకు నివాళి

దర్శి: నగర పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్ట్ స్వీపర్‌గా పని చేస్తున్న మరియమ్మ (57) మంగళవారం మృతి చెందింది. ఆమె మృతదేహానికి నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షకీలా అమీన్‌బాషా పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెన్నపూస శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు పాటిస్తాం



మాట్లాడుతున్న లోకేశ్వరరావు

దర్శి: ఓట్లు చేర్పులు, మార్పులు, తీసివేతల విషయాల్లో ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తామని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి లోకేశ్వరరావు స్పష్టం చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. బీఎల్‌ఓ ద్వారా విచారణ చేసి సదరు ఓటర్లను తొలగించేందుకు ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు అనుసరిస్తున్నట్లు తెలపారు. కురిచేడు తహసీల్దార్ యం. జ్వాలా నరసింహం, ఉప తహశీల్దార్ ఏవీ రవిశంకర్, యం. రామారావు, ఎ. వెంకటరవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఆర్. కరుణానిధి, పి. పాపారావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

తాళ్లూరు (ముండ్లమూరు): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరామరక్షగా నిలుస్తాయని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. లక్కవరంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో సగటున రెండు లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా అమలు చేశారన్నారు. పేదలందరికీ ఇంటిస్థలాలు, అమ్మ ఒడి, డ్వాక్రా రుణమాఫీ, రైతు పంటల బీమా, విద్యా కానుక, వైఎస్సార్ చేయూత, జగనన్న గోరుముద్ద లాంటి పథకాలతో ప్రతి ఇంటా చిరున వ్వులు చిందుతున్నాయన్నారు. అందుకు నిదర్శనమే ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు కుటుంబ సభ్యులు ఆదరంగా స్వాగతం పలుకుతున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్న మరలా ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు.

పలువురికి ఆర్థిక సాయం



వృద్ధురాలికి సహాయం చేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

లక్కవరం ఎస్సీ కాలనీలో ప్రమాదంలో గాయపడిన రావినూతల చిన రామలింగయ్యకు, అనారోగ్యంతో బాధపడుతున్న రావినూతల లింగమ్మకు ఆర్థిక సహాయం అందజేశారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కరిముల్లా, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యల్లమందారెడ్డి, లక్కవరం సర్పంచ్ నన్నం వరలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు రావినూతల వెంకట రమణమ్మ, ఎంపీడీవో కీర్తి, ఎంఈవో సుబ్బయ్య, ఎంఆర్‌వో కేవీ ప్రసాద్, ఈవోఆర్డీ రాజు, వలంటీర్లు పాల్గొన్నారు

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బీమా నగదు అందజేస్తున్న సర్పంచ్, సచివాలయ సిబ్బంది

ముండ్లమూరు: మండలంలోని రమణారెడ్డిపాలెం గ్రామానికి చెందిన దారా కోటేశ్ కుటుంబ సభ్యులకు మంగళవారం వైఎస్సార్‌బీమా నగదును అందజేశారు. మంగళవారం పది వేల నగదును నేరుగా మృతుడి భార్య రాములుకు అందజేశారు. మిగిలిన మొత్తం నగదును వీలైనంత త్వరగా అందజేస్తామని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అంజిరెడ్డి తెలిపారు. వేములబండ సర్పంచ్ సీహెచ్ కోటేశ్వరమ్మ, నాయకులు రామకృష్ణ, గ్రామ పెద్దలు దమ్ము థామస్, మెరుగుమల్లి పెద వెంకటేశ్వర్లు, ధర్నాసి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీశైలం సేవలు మరువలేనివి



శ్రీశైలాన్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

దర్శి: శ్రీశైలం సేవలు మరువలేనివని ఎంఈఓ కాకర్ల రఘురామయ్య అన్నారు. తూర్పు వెంకటాపురం హైస్కూల్‌లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు తీసుకున్న సందర్భంగా యాచవరం శ్రీశైలంను మంగళవారం సత్కరించారు. రఘురామయ్య మాట్లాడుతూ విద్యే ప్రధాన ధ్యేయంగా శ్రీశైలం పని చేశారని చెప్పారు. ఎంఈఓ -2 రమాదేవి, ఉపాధ్యాయుడు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.